# Joint Press Release of the 14th round of India-China Corps Commander Level Meeting

January 13, 2022

# భారత్-చైనా కోర్ కమాండర్ స్థాయి 14వ విడత సమావేశానికి సంబంధించి ఉమ్మడి పత్రికా ప్రకటన

జనవరి 13, 2022

భారత్-చైనా కోర్ కమాండర్ స్థాయి 14వ విడత సమావేశం 2022 జనవరి 12న చైనా వైపున ఉన్న చుషుల్-మోల్డో సరిహద్దు భేటీ కేంద్రం వద్ద జరిగింది. ఈ సమావేశానికి ఇరు పక్షాలకు చెందిన రక్షణ మరియు విదేశీ వ్యవహారాల విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు. పశ్చిమ సెక్టార్‌లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి సంబంధిత సమస్యల పరిష్కారానికి సంబంధించి ఇరు పక్షాలు స్పష్టమైన ఇంకా విస్తృతమైన అభిప్రాయాలను పంచుకున్నాయి. దేశ నాయకులు అందించిన మార్గదర్శకాలను అనుసరించాలని అలాగే మిగతా సమస్యలకు కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకునేందుకు ఇరు పక్షాలు కృషి చేయాలని వారు అంగీకరించారు. పశ్చిమ సెక్టార్‌లోని ఎల్ఏసీ వెంబడి శాంతి మరియు ప్రశాంతతను పునరుద్ధరించడంలో అలాగే ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతి సాధించేందుకు ఇది సహాయపడుతుందని గుర్తించబడింది. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసేందుకు అలాగే శీతాకాలంతో సహా పశ్చిమ సెక్టార్‌లో క్షేత్ర స్థాయిలో భద్రత మరియు స్థిరత్వాన్ని కొనసాగించేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కూడా ఇరు పక్షాలు అంగీకరించాయి. సైనిక మరియు దౌత్యపరమైన మార్గాల ద్వారా సన్నిహితంగా వ్యవహరించడం అలాగే చర్చలను కొనసాగించడంతో పాటు మిగిలిన సమస్యలకు కూడా సాధ్యమైనంత త్వరగా పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేయాలని ఇరు పక్షాలు సమ్మతించాయి. ఈ నేపథ్యంలో తదుపరి విడత కమాండర్ల స్థాయి చర్చలను వీలైనంత త్వరగా నిర్వహించేందుకు కూడా అంగీకారం కుదిరింది.

**న్యూఢిల్లీ**
**జనవరి 13, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.